# వనపర్తిలో జిల్లాలో నేడు మంత్రుల పర్యటన



- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

2

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 14, జనవరి 2026 పేజీలు:4

# క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి..







- గెలుపోటములను సమానంగా స్వీకరించాలి
- సోలిపూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ సింధు శేఖర్‌రెడ్డి

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి అన్నారు. ఖిల్లా గణపురం మండలం సోలిపూర్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంటును స్థానిక ఎస్సై వెంకటేష్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులపాటు జరిగే మిగతా 2లో..

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- పట్టణ అభివృద్ధికి రూ.59.62, కోట్లు మంజూరు
- రూ.24 కోట్ల 13లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మహబూబాబాద్, (ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ మే లక్ష్యంగా సమన్వయంతో అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మం గళవారం పట్టణ పరిధిలో గల పలు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు, శిలాఫలకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పార్లమెంటు స భ్యులు పోరిక బలరాం నాయక్, మిగతా 2లో..






# క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

టోర్నమెంటులో సుమారు 40 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టోర్నమెంట్ కు హాజరైన క్రీడాకారులను మొదట పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, క్రీడల్లో గెలిచేది ఒకరే కాబట్టి ఓడినవారు నిరుత్సాహపడకుండా మరోసారి విజయం కోసం కృషి చేస్తేనే నిజమైన క్రీడాకారుడవుతాడని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద 30 వేల నగదు, ద్వితీయ బహుమతి 20వేలు, తృతీయ బహుమతి 10వేలు, చతుర్ధ బహుమతి 5వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఆంజనేయులు, భువనేశ్వర్, కార్తీక్, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహా, విజయ్ కుమార్, గ్రామస్తులు రవీందర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మహేష్ శెట్టి, జితేందర్ రెడ్డి, అంజి, బోయ శ్రీను, మహేష్, చెన్నారెడ్డి, రాగుల వెంకటయ్య, రామ్మోహన్ రెడ్డి, ఖలీల్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు మైదానంలో రంగవల్లులు

- సాంప్రదాయాన్ని కాపాడుతున్న స్త్రీ శక్తికి ఎస్పీ సునీతారెడ్డి వందనం
- విజేతలకు బహుమతులు అందజేత

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన రంగవల్లులు చూపరులను అలరించాయి. పోలీసు శాఖలో పని చేసే మహిళా పోలీసులు, పోలీసు కుటుంబీకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఎస్పీ సునీత రెడ్డి సందర్శించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. సాంప్రదాయాన్ని కాపాడుతున్న స్త్రీ శక్తికి వందనాలు తెలిపారు. మహిళల హస్తకళ నైపుణ్యానికి ప్రతిబింబాలని అభివర్ణించారు. భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో మహిళలు వేసే ముగ్గులది ప్రధానమైన పాత్ర అని వివరించారు. ఎలాంటి సాధనాలు ఉప యోగించకుండా మహిళలుముని వేళ్ళ తో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని చెప్పారు. ఆనాదిగా వస్తున్న ఈ కళను కాపాడు కోవడం తరతరాలకు అందించడం మన బాధ్యత అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి విజేతలుగా సుష్మ, కవిత, ద్వితీయ బహుమతి విజేత లుగా అనిత, దీపిక తృతీయ బహుమతి విజేతలుగా అరుణ, సోనీ, అనిత, హారికలు ఎంపిక కాగా వారిని అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి బాలాజీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళా ఎస్ఐలు, కానిస్టేబుల్ లు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి మంత్రి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా పట్టణంలో గల ఇల్లందు రోడ్ లోని 17వ వార్డులో రూ.55లక్షల విలువ కలిగిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పైపు లైన్ నిర్మాణం, అదే విధంగా బేతోలు పరిధిలోని 6వ వార్డులో రూ.50లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అలాగే రూ.7కోట్లతో బంధం చెరువు సుందరీకరణ పనులు, రూ.64లక్షల వ్యయంతో 19వ వార్డులోని పలు అభివృద్ధి పనుల కోసం, అంతే కాకుండా రూ.40లక్షల వ్యయంతో 33వ వార్డు, తహసిల్దార్ కార్యాలయం వద్ద అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ.మూడు కోట్లతో 23వ వార్డులో అంతర్గత రోడ్లు, రూ.59లక్షల వ్యయంతో జంక్షన్ పరిధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ.12 కోట్ల వ్యయంతో 11వ వార్డులోని నందన గార్డెన్ రోడ్డు నందు హస్తినాపురం కాలనీ అభివృద్ధి, వరద ముంపు నివారణకు మురుగు కాలువల నిర్మాణ పనులు, రూ.50లక్షల వ్యయంతో ఇల్లందు రోడ్డులో గల 6, 17వ వార్డు జ్యోతిరావు పూలే జంక్షన్ ప్రాంతం అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ.కోటి రూపాయల వ్యయంతో 32, 18వ వార్డులలో బొడ్రాయి సెంటర్ ప్రాంతం అభివృద్ధి పనులకు, రూ.కోటి వ్యయంతో 13, 14వ వార్డుల్లో మోర్ సూపర్ మార్కెట్ వద్ద బస్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు చేసి, శిలాఫలకాలు వేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో నేడు మంత్రుల పర్యటన

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

వనపర్తి జిల్లాలో నేడు మంత్రులు పర్యటించనున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనతోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలు రానున్నారని ఆయన తెలిపారు. పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి లో వర్చువల్ విధానంలో తోమాలపల్లి మంగంపల్లి అల్లమాయపల్లి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించనున్నారు. అలాగే పెబ్బేరు బస్టాండ్ లో సీసీ పునరుద్ధరణ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అలాగే పెబ్బేరుతో పాటు వనపర్తి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన తర్వాత సాయంత్రం ఐదున్నర గంటలకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.







# ముగ్గు ఆచారం..

- అందం మాత్రమే కాదు ఆరోగ్యానికి వరం
- ధనుర్మాసం వేళ ముంగిట్లో కళకళలాడుతున్న రంగవల్లులు
- ఆధునిక యుగంలోనూ చెక్కుచెదరని ముగ్గుల సంప్రదాయం
- మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా ముగ్గుల కళ
- సంక్రాంతి శోభకు రంగుల అద్దిన ముగ్గుల సందడి

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 13:**

సంక్రాంతి పండుగ సమీపించడంతో గ్రామాలు, పట్టణాలు ముగ్గుల సందడితో కళకళలాడుతున్నాయి. ఆధునిక కంప్యూటర్ యుగంలోనూ మహిళలు తరతరాలుగా వస్తున్న ముగ్గుల సంప్రదాయాన్ని మరవకుండా కొనసాగిస్తున్నారు. ఇంటి ముంగిట రంగు రంగుల ముగ్గులతో పర్వదిన శోభను సంతరించుకుంటున్నారు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు తెల్లవారుజామునే మహిళలు నిద్రలేచి ఇంటి ముందు శుభ్రం చేసి ముగ్గులు వేస్తూ తమ సృజనాత్మకతను చాటుకుంటున్నారు. ఏ వీధిలో చూసినా నయనమనోహరమైన రంగవల్లులు దర్శనమిస్తూ చూపరులను ఆకట్టుకుంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముగ్గులు వేయడం కేవలం సంప్రదాయానికే పరిమితం కాదని నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే లేవడం, నీళ్లు తెచ్చడం, పేడ కలిపి ముంగిట చల్లడం, వొంగి ముగ్గులు పెట్టడం శరీరానికి మంచి వ్యాయామంగా ఉపయోగపడుతోంది. దీని వల్ల శరీరం చురుకుగా ఉండటంతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతోంది. అధిక బరువు, అనవసర కొవ్వు పెరగకుండా నియంత్రణలో ఉంటుందని మహిళలు అభిప్రాయపడుతున్నారు. అందం, ఆరోగ్యం, సంప్రదాయం మూడింటినీ మేళవించిన ముగ్గుల కళ తెలుగు సంస్కృతికి అద్దం పడుతోంది. కాలం మారినా మహిళల మనసుల్లో ముగ్గులపై ఉన్న మమకారం మాత్రం చెక్కుచెదరలేదని స్పష్టమవుతోంది.

**ముగ్గులు ఆరోగ్యానికి కూడా ఉపయోగకరం: హేమలత (పంచాయతీ సెక్రెటరీ, ఉప్పరగూడెం)**



ముగ్గులు వేయ డం వల్ల మన సంప్ర దాయం నిలుస్తుంది. అంతేకాదు ఉదయాన్నే లేచి వొంగి పని చేయడం వల్ల శరీరాని కి మంచి వ్యాయామం లభిస్తుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది దోహదపడుతుంది. పిల్లలకు కూడా మన సంస్కృతి విలువలు తెలియజేసే మంచి అవకాశం.




**సంప్రదాయాన్ని తరతరాలకు అందించాలి: శ్రీదేవి (సర్పంచ్ ఉప్పరగూడెం)**

నేటి తరం ఎంత ఆధునికంగా మారినా ముగ్గుల సంప్రదాయం మాత్రం కొనసాగాలి. సంక్రాంతి వచ్చిందంటే ఇంటి ముంగిట ముగ్గు తప్పనిసరి. ఇది ఇంటికి శుభాన్ని, మనసుకు ఆనందాన్ని ఇస్తుంది. ఈ సంప్రదాయాన్ని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే.

# దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. బండి సంజయ్ మాట్లాడుతూ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను తెలుగు ప్రజలందరూ ఆనందంగా, సంబురంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విదేశీ సంస్కృతికి అలవాటు పడుతూ మన సంప్రదాయాలను మరిచిపోతున్న ఈ తరుణంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి పోటీలు నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేయడం అభినందనీయమని చెప్పారు. కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా రావడం ఆనవాయితీగా మారిందని, కోరిన కోరికలు తీర్చే కోరమీసాల వీరభద్ర స్వామి మహిమ అనేక సందర్భాల్లో నిరూపితమైందన్నారు. చెడు ఆలోచనలతో సమాజాన్ని నాశనం చేయాలనుకునే వారిలో మార్పు తీసుకొచ్చే శక్తి స్వామివారికి ఉందని తెలిపారు. నరేంద్ర మోదీ సంకల్పంతో భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'వికసిత్ భారత్' పేరిట దేశమంతా కృషి జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ మోదీకి అండగా నిలవాలని కోరారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్నారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు సహకరిస్తూనే ఉన్నానని, భవిష్యత్తులో కూడా దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.









# పకడ్బందీగా పారిశుద్ధ్య సేవలు

- ఎంపీడీవో వీరేశం

**భీమదేవరపల్లి , (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య సేవలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. జాతరలో పారిశుద్ధ్యం, తాగునీరు, వ్యర్థాల తొలగింపు వంటి సేవల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ–1, ఎంపీఓ–4, ఎంపీడీవో–1, పంచాయతీ కార్యదర్శులు–40 మంది, మల్టీపర్పస్ ఉద్యోగులు–140 మంది విధుల్లో ఉన్నారని తెలిపారు. జాతర సమయంలో ఏర్పడే సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని ఎంపీడీవో వీరేశం వివరించారు.


In the Court of the Hon'ble Principal District Judge
(Election Tribunal), at Wanaparthy

I.A. No. of 2026
IN
E.O.P. No. 23 of 2026

Between:
Nagaraju @ Marche Nagaraju
And
Kanayapalli Chandrashekar & others

AFFIDAV

I, Nagaraju @ Marche Nagaraju S/o
46 years, Occ: Agriculture, R/o H.
Peddamandadi Mandal, Wanaparthy Dist
and state on oath as follows:

1. That I am the petitioner in the
acquainted with the facts of the case.

2. The petitioner submits that he was
Sarpanch of Gram Panchayat, Mojerla village, Peddamandadi Mandal, Wanaparthy District, and he was allotted a symbol 'BAT'. The respondent was also contested for the post of Sarpanch along with one Kotha Kapu Narasimha Reddy and the respondent was allotted symbol 'SCISSORS' and the other 3rd person was allotted the

# మోజర్ల సర్పంచ్ ఎన్నికను రీకౌంటింగ్ చేయాలి

- హైకోర్టును ఆశ్రయించిన కాంటెస్టెడ్ అభ్యర్థి నాగరాజు

**పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి ౧౩:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజర్ల సర్పంచ్ ఎన్నికను రీకౌంటింగ్ చేయించాలని కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మార్చ నాగరాజు హైకోర్టును ఆశ్రయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 11న మొదటి విడత ఎన్నికల్లో భాగంగా కౌంటింగ్ సమయంలో పలుమార్లు కరెంటు కోతలు విధించి కౌంటింగ్ చేపట్టారని అధికారుల తీరుపై తమకు అనుమానం ఉందని కోర్టుకు తెలిపారు. కేవలం ఆరు ఓట్ల స్వల్ప తేడాతో తాను ఓడిపోవడం జరిగిందని కౌంటింగ్ పై తనకు అనుమానం ఉన్నందున వెంటనే రీకౌంటింగ్ చేయించాలని కోర్టును కోరినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కోర్టు ఆదేశాలతో త్వరలోనే కౌంటింగ్ జరిగే అవకాశం ఉందని తమ న్యాయవాది తెలిపినట్లు ఆయన తెలిపారు.

# ఏదులలో హరిత యాదవ్ స్మారక కబడ్డీ పోటీలు ప్రారంభం

- పోటీలను ప్రారంభించిన మాజీ <
జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి,
బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలో హరిత యాదవ్ స్మారక కబడ్డీ పోటీలను మాజీ జడ్పీ చైర్మన్ ఆర్. లోక్నాథ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణలు ప్రారంభించారు. బిజెపి మండల అధ్యక్షులు రాములు యాదవ్ కూతురు స్మారకార్థం హరితా ఫౌండేషన్ ద్వారా 13, 14 తేదీలలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయి లో వివిధ గ్రామాల నుంచి చాలా టీములు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 20000 రెండవ బహుమతి 10000 మూడవ బహుమతి 5000 నాలుగో బహుమతి కూడా 5000 నగదు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా కార్యదర్శి మణి వర్ధన్ సాగర్ మండల నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.











## సంక్రాంతికి ఊరెళితే జాగ్రత్తలు తప్పనిసరి

- పట్టణ ఎస్ఐ హరిప్రసాద్

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణాల నుంచి పల్లెలకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్ సూచించారు. ఇంటికి సీసీ కెమెరాలతో పాటు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, ఊరెళ్ళితే పక్కింటి వారితో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇంట్లో విలువైన వస్తువులు బంగారం, నగదు వంటివి ఉంచకుండా బ్యాంకుల్లో లాకర్లలో దాచి తమ సొమ్ములను భద్రపరుచుకోవాలని కోరారు. పైన పేర్కొన్న సూచనలు పాటించకుండా వెళితే దొంగలు ఇండ్లను గుల్ల చేసే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు.



## గృహజ్యోతి పథకంతో పేద కుటుంబాలకు వెలుగు

**మేడ్చల్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి13:**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన ఊరట లభిస్తోందని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295వ డివిజన్ బౌరంపేటలో గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున గ్రీటింగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం కింద 1.25 లక్షల కుటుంబాలులబ్ధిపొందుతున్నాయని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకాన్ని తీసుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. గృహజ్యోతి పథకం ప్రజా పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిద్దిల యాదిరెడ్డి, నర్సారెడ్డి తేజ రెడ్డి, విద్యుత్ అధికారులు డీఈ శ్రీనివాస్ గౌడ్, ఏడీఈ ప్రేమ్ కుమార్, ఏఈ సాయి కిరణ్, లైన్మెన్ శివకుమార్, సీనియర్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి, అరకల విజయ్ గౌడ్, జిల్లా ఫిషర్‌మెన్ అధ్యక్షుడు పోచి మహేష్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఆంజనేయ వర్మ, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బి. చిరంజీవి, జిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొంకలపల్లి నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు పంపిణీ

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురైన కొంకలపల్లి గ్రామ నిర్వాసితులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 35 మంది నిర్వాసితులకు 250 గజాల ఇంటి స్థలాల పట్టాలను అందజేశారు. అనం తరం వారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారే తప్ప ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వనపర్తి నియోజకవర్గం నీరు అందక పోవడం దురదృష్టకరమన్నారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి అందినంత దోచుకున్నారే తప్ప భూములు కోల్పోయిన ఆయా గ్రామాల ప్రజల బోర్డును పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో కొంకలపల్లి సర్పంచ్ బాల్ చంద్రయ్య, నాయకులు కురుమయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్‌లోకి బిజెపి మాజీ కౌన్సిలర్

**వనపర్తి బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:**

భారతీయ జనతా పార్టీకి చెందిన మహిళా మోర్చా కోశాధికారి, మాజీ కౌన్సిలర్ నారాయణదాసు జ్యోతి రమణ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం తమ అనుచర గణంతో కలిసి వనపర్తి లోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయనతో కండువా కప్పుకున్నారు. అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్ల మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 40శాతం సర్పంచులు విజయం సాధించారని, త్వరలో జరగనున్న మున్సి పల్ ఎన్నికల్లో కూడా తమ తడాఖా చూపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం లేకనే ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లోకి క్యూ కడుతున్నారని చెప్పారు. మునిసిపల్ ఎన్నికల్లో సమర్థులకే టికెట్లు కేటాయించి మునిసిపాలిటీని దక్కించుకుంటా మన్నారు. పార్టీలో చేరిన వారిలో అభిషేక్ షణ్ముఖ అమర్నాథ్ నరసింహ వెంకటేష్ విజయ్ రాము అనిల్ బిట్టు మరో 50 మంది ఉన్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మహిళా అధ్యక్షురాలు నాగమ్మ నాగన్న యాదవ్ సూర్యవంశం గిరి హేమంత్ ముదిరాజ్ జోహెబ్ చిట్యాల రాము గులాం ఖాదర్ నీలస్వామి శ్రీకర్ గౌడ్ జమీల్ సుబ్బు గోవర్ధన్ చారి అనిల్ అశోక్ పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం

- మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు జనవరి 13**

పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామంలో గ్రామ దేవతలు బొడ్రాయి దుర్గమ్మ ఏర్పాటుకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి రూ. 50,116 రూపాయలు విరాళంగా మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆయన స్వగృహంలో కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో జరిపే పండగకు రావాలని కోరారు. విరాళంగా అందించిన తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులకు కమిటీ తరఫున చిట్యాల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

